


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 306 శనివారం 2-11-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఔట్

**బిజెఎల్పీ నేత ఎలేటి సంచలన వ్యాఖ్య**



**తొలి సమయం హైదరాబాద్,** త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడం ఖాయం అని బీజేఎల్పీ నాయకుడు యేలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలలో ఎవరో ఒకరు ముఖ్యమంత్రి అవుతారని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ పార్టీ నేతలపై యేలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు.

# ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

**రైతులను నట్టే ముంచి ..డైవర్షన్ పాలిటిక్స్**

**వ్యతిరేతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ఆలోచన**

**అవసరమైతే పాదయాత్ర చేస్తామన్న కెటిఆర్**



**హైదరాబాద్,నవంబర్1:** ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందిన విపక్ష బిఆర్ఎస్ భావిస్తోంది. దీనిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా కెటిఆర్ పాదయాత్ర ఆలోచన చేస్తున్నారు. అలాగే కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ అన్నారు. ఎక్స్ వేదిగా నిర్వహించిన 'ఆస్క్ కేటీఆర్' క్యాంపెయిన్‌లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. దేశంలోని అనేక పార్టీల నేతలు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు, పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరేప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కేటీఆర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కేటీఆర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణకు ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఉద్దేశం ఏమాత్రం లేదు. అందుకే అబద్దాలు, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నది. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరఫున పోరాడుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని కేటీఆర్ అన్నారు. అయితే కొత్త ప్రభుత్వానికి ప్రస్తుత సర్కార్ చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని చెప్పారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు ప్రశ్నిస్తే కేసులా..

**మా కేసులకు భయపడే ప్రసక్తి లేదు**

**మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్**



**మహబూబ్ నగర్,నవంబర్1:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తాను భయపడనని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కేసులతో తమను నియంత్రించలేరని అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తమ నోరు మూయిస్తున్నారని ఫైర్ అయ్యారు. మంచి ప్రభుత్వం అంటే పేదల పక్షానా నిలబడాలని.. కానీ ఇక్కడ చెరువులు, నాలాల పేర్లు చెప్పి ఇళ్లను కూల్చివేస్తున్నారని.. ఇది ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. కూలగొట్టిన ఇంటి స్థానంలో పేదలకు తిరిగి కొత్త ఇళ్లు కట్టివ్వాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసు నమోదైన వరద భాస్కర్ కుటుంబాన్ని తాము పలకరించడానికి వెళ్తే భాస్కర్ తల్లి కన్నీరు పెట్టిందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తనను పోలీసులు చిత్రహింసలకు గురిచేశారని వరద భాస్కర్ తమకు చెప్పి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. వికలాంగుల ఇళ్లు కూల్చి వారిని రోడ్డుపై పడేశారని చెప్పారు. ఇప్పటికి ఇంకా చాలా ఇళ్లను కూలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి భయపెడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్‌లో సరైన వైద్యం అందడం లేదని అన్నారు. పేదలకు సరైన వైద్యం అందలేదని మంచి హాస్పిటల్ నిర్మాణం కోసం కేసీఆర్ ప్రభుత్వంలోనే ఆదేశాలు ఇచ్చానని శ్రీనివాస్ గౌడ్ గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభమైన హాస్పిటల్‌ను పూర్తి చేయడం ఇప్పటికి ప్రస్తుత ఎమ్మెల్యేకు సాధ్యం కావడం లేదని చెప్పారు. ఇంజినీరింగ్ కాలేజీలు కూడా తమ హయాంలోనే ఇక్కడికి తీసుకువచ్చామని గుర్తుచేశారు. అసత్య ప్రచారాలతో తాము కాంగ్రెస్ నేతలను ఎన్నికల్లో ఓడించలేక పోయామని అన్నారు. న్యాయం చేయమని అడిగితే అక్రమ కేసులు బనాయిస్తురని శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లు ఇచ్చామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో మహబూబ్‌నగర్‌ను చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారని అన్నారు. ఎవరూ చెప్పారని పోలీసులు తనపై కేసులు నమోదు చేశారో చెప్పాలని నిలదీశారు. తాను కేసులు పెడితే భయపడే రకం కాదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

**ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే**

**బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నాహాలు**

**న్యూఢిల్లీ, నవంబర్ 1:** భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను



లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

## చందానగర్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందన్న పోలీసులు**

**తొలి సమయం హైదరాబాద్,** హైదరాబాద్ శివారు చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో నార్కోటిక్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. నిందితుడి నుంచి 155 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన కృష్ణారామ్ గురువారం హైదరాబాద్‌కు వచ్చాడు. తనతో పాటు ఎండీఎంఏ డ్రగ్స్ తీసుకువచ్చి విక్రయిస్తున్నాడు. పక్కా సమాచారంతో నార్కోటిక్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు లింగంపల్లి గుల్ మోహర్ పార్క్ వద్ద ఇంట్లో తనిఖీలు చేపట్టారు.

# 40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు

**గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు**

**మీడియా సమావేశంలో మంత్రి సీతక్క వెల్లడి**



**తొలి సమయం హైదరాబాద్,** తెలంగాణలో గురుకులాలకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెరిగాయి. 40శాతం మేర పెంచినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయంలో మంత్రి సీతక్క మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పెంచిన చార్జీలు అందుకుబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఇక హాస్టల్ విద్యార్థులు అర్థాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనమైందని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థుల కు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సీతక్క అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ది జరగనుందని వివరించారు.పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు.

## మహారాష్ట్రలో ఎలాంటి గ్యారంటీలను అమలు చేయడం లేదు

**గ్యారంటీల అమలుతో రాష్ట్రం దివాలే**

**మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ, నవంబర్ 1 : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు, ఏడు అంటూ ఎలాంటి గ్యారంటీలూ ప్రకటించడం లేదని స్పష్టం చేశారు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలని.. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుందని వ్యాఖ్యానించారు. విలేకరుల తో ఖర్గే మాట్లాడుతూ.. 'త్వరలో జరగబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో 5, 6, 10, 20 ఇలా ఏ ఒక్క హామీలను ప్రకటించడం లేదు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలి. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుంది. ప్రణాళికా రహిత విధానం ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే.. భవిష్యత్తు తరాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే.. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు. ప్రభుత్వం విఫలమైతే భవిష్యత్తు తరానికి చెడ్డపేరు తప్ప మరొకటి మిగలదు' అంటూ ఎన్నికల హామీలపై ఖర్గే వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పలు హామీలను ఇస్తున్న విషయం తెలిసిందే.

## కులగణను పక్కాగా నిర్వహిస్తాం

**బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ వెల్లడి**

**తొలిసమయం కరీంనగర్,నవంబర్1:** రాష్ట్రంలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. ఈ కులగణన సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు సమాచారం నమోదు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కులగణన సర్వే సందర్భంగా కులం పేరు తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కులగణన బృహత్తర కార్యక్రమమని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరీంగర్‌లో నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో నిరంజన్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలో నాటి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ ఉందో తెలియదని వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో ఆ దేవుడికే తెలుసునన్నారు. కానీ తాము అలాంటి తప్పు ముమ్మాటికి చేయమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. 'జనాభాలో బీసీలు 52 శాతం ఉన్నామని ఇప్పటిదాకా చెప్పుకొంటున్నాం. అది నిరూపించుకునేందుకు ఈ సర్వే కీలకం. ఈ గణన ద్వారా బీసీలతో పాటు అన్ని కులాల జనాభా లెక్కలు, వారి ఆర్థిక స్థితిగతులు తెలుస్తాయి. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా మా దృష్టికి వచ్చిన విషయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం. కులగణన జరుగుతున్న సమయంలో కుల సంఘాలు కీలక పాత్ర పోషించాలి. సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి. 80వేల నుంచి 90వేల మంది ఎన్యుమరేటర్లు జనగణనలో పాల్గొంటారు.

# చట్టాలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు

**ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్న అధికారులని వెంటనే సస్పెండ్ చేయాలి**

**అక్రమ నిర్మాణాల పై ప్రాజెక్ట్ అధికారి పీవో, జిల్లా కలెక్టర్ స్పందించాలి**

**ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్**



**తొలి సమయం వెంకటాపురం, నవంబర్ 1**

శుక్రవారం నాడు వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ఎంబి విశ్రాంతి భవనం ఆవరణలో గొండ్వాన సంక్షేమ పరిషత్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ అధ్యక్షతన ములుగు జిల్లా అధ్యక్షులు రేగా గణేష్ పాల్గొని మాట్లాడుతూ వెంకటాపురం మండల కేంద్రంలో రోజురోజుకు అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా వలస గిరిజనేతరులు చేపడుతున్నా పంచాయతీ,రెవిన్యూ అధికారులు పట్టించకోవడం లేదని అన్నారు.మైదాన ప్రాంతం నుండి వలస వచ్చిన గిరిజనేతరుడైన సయ్యద్ మహమ్మద్ (తండ్రి) సిని అను వ్యక్తి సర్వే నెంబర్ 68 ప్రభుత్వ భూమిలో 10 సెంట్ల భూమిని ఆక్రమించి అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేస్తున్న పంచాయతీ అధికారులు కానీ , రెవెన్యూ అధికారులు కానీ చోద్యం చూస్తున్నారు తప్ప చట్టాన్ని ఉల్లగించిన సయ్యద్ మహమ్మద్ అను గిరిజనేతరుడు పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా మా దగ్గర నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని చెప్పి కాగితం పూర్వకంగా ఒక లెటర్ కాపీ ఇచ్చారు కానీ,అదే వ్యక్తి దర్జాగా బహుళ నిర్మాణాలు చేపడుతుంటే చోద్యం చూస్తున్నారు. తప్ప వారిని అడ్డుకునే ప్రయత్నం మాత్రం చేయలేదని మండిపడ్డారు. అంతేకాకుండా పంచాయతీ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతుడటం గమనార్హం. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చేపడుతున్నా పంచాయతీ, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం, పీసా చట్టం అమలులో ఉన్నప్పటికీ ఈ చట్టాలను అతిక్రమించి కొందరు అక్రమార్కులు ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారనే విమర్శనాలు బలంగా వినిపిస్తున్నాయని అన్నారు.గిరిజన హక్కులు, చట్టాలు అమలు చేయావలసిన ప్రభుత్వ అధికారులే గిరిజనేతరులకు కొమ్ముకాస్తే చట్టాని రక్షించేది ఎవరని విమర్శిచారు.గిరిజనులు రోజువారి జీవనాధారం కోసం చిన్నపాటి రేకులు, షెడ్డులు నిర్మించి వారిపై మాత్రం అధికారులు ఆగమేఘాలపై వచ్చి ఆ షెడ్డులను తొలగిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.అదే గిరిజనేతరులు బహుళ అంతస్తులు, శాశ్వత నివాస గృహాలు,వ్యాపార కోసం నిర్మాణం చేస్తుంటే మాత్రం అధికారులు చూసి చూడనట్టు వ్యహరిస్తున్నార మండిపడ్డారు.అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఎల్టిఆర్ కేసు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని. అలాగే చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా నడుచుకున్న అధికారులని వెంటనే సస్పెండ్ చేయాలి.గొండ్వాన సంక్షేమ పరిషత్ డిమాండ్ చేస్తుంది.లేని పక్షంలో కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేష్ శ్రీను తదితరులు ఉన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**రైకుర్తి - కొత్తపల్లి రహదారికి సర్దార్ పటేల్ మార్గ్ గా నామకరణం**

**తొలి సమయం, కొత్తపల్లి, నవంబర్ 01**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవ సమితి ఆధ్వర్యంలో కరీంనగర్లోని సహజ కళాశాల, ఢిల్లీ జూనియర్ కళాశాల ఏరియాలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవ సమితి బాధ్యులు పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమితి బాధ్యులు మాట్లాడుతూ దేశ సమైక్యత,సమగ్రత కోసం పాటుపడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితంస్ఫూర్తిదాయకమన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవ సమితి నిర్వాహకులు బండ గోపాలరెడ్డి మాట్లాడుతూ సర్దార్ పటేల్ జి దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

సర్దార్ జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా ప్రభుత్వ నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని స్థానిక విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం రేకుర్తి - కొత్తపెల్లి రోడ్డు మార్గానికి సర్దార్ పటేల్ మార్గ్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు నాగమల్ల సురేష్,ఢిల్లీ



జూనియర్ కలశాల చెర్మెన్ సతీష్ రెడ్డి,పసుల శ్రావణ్,తొర్తి శ్రీనివాస్,నక్క ప్రమోద్,పుర ప్రముఖులు,విద్యార్థి నాయకులు, కార్మికనాయకులు, న్యాయవాదులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ పోతే..సి.ఇ. ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





**తొలి సమయం హన్మకొండ, నవంబర్ 01**

సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి సిసిఎస్ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 8226 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో 4931సెల్ ఫోన్లను గుర్తించి అందులో ఇప్పటి వరకు 3257 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని. గత వారంరోజులుగా సిసిఎస్ పోలీసులు శ్రమించి మరో 55కు పైగా సెల్ ఫోన్ల ను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని.సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ. ఆర్ పోర్టల్ https://www.ceir.gov.inనందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఏసీపీ భోజరాజు,సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్లు బాలాజీ వర ప్రసాద్ , రఘుపతి రెడ్డి, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ మాధవరావు, హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ శ్రీనివాస్ తో పాటు ఐటీ కోర్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# సమగ్ర వివరాలతో సర్వే చేపట్టండి

**- బల్దియా అదనపు కమిషనర్ జోనా - ఏన్యుమనేటర్లకు శిక్షణ తరగతులు**



**తొలి సమయం, వరంగల్, నవంబర్ 01**

సమగ్ర వివరాలతో సర్వే చేపట్టాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్ఠాత్మకం ఈ నెల 6 నుండి 18 వరకు నిర్వహించనున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సర్వే నిర్వహించనున్న నేపథ్యం లో వరంగల్ జిల్లా లో గల బల్దియా పరిధి ప్రాంత (కాశీ బుగ్గ సర్కిల్) వార్డు లలో సర్వే నిర్వహించు ఏన్యుమనేటర్లకు పోచమ్మ మైదాన్ అబ్బాస్ వేడుకల మందిరం లో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అదనపు కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కమిషనర్ ఆదేశాల మేరకు సర్వేలో పాల్గొనే ఏన్యుమనేటర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని ఇందుకోసం ఎంపికైన మున్సిపల్ సిబ్బంది రిసోర్సు పర్సనల్ అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు మున్సిపల్ బిల్ కలెక్టర్లు వార్డు ఆఫీసర్ల కు శిక్షణ అందజేయడం జరుగుతుందని ఇందుకోసం ప్రభుత్వం రూపొందించిన 73 ప్రశ్నల తో కూడిన ప్రశ్నావళి పై సంపూర్ణ అవగాహన కల్పించుకొని సమగ్ర సమాచారంతో సర్వే నిర్వహించాలని ఇందుకోసం ప్రతి ఎన్యుమనేటర్ వారికి కేటాయించిన గృహాల సంబంధిత సమాచార జాబితాను సిద్ధం చేసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వోలు షహాజాది బేగం, శ్రీనివాస్ ,సూపరిండెంట్ హబీబ్, టీఎంసీ రమేష్,ఐటి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే బీసీ కమిషన్ బృందం రాక

**తొలి సమయం, హన్మకొండ నవంబర్ 01**



రాష్ట్ర బీసీ కమిషన్ బృందం రాష్ట్రవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణకు చేపట్టిన పర్యటనలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లాకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి దామాషా ప్రకారం ప్రజాభిప్రాయ సేకరణ కోసం బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి వస్తున్నట్లు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా కు చెందిన ప్రజా ప్రతినిధులు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కుల సంఘాల ప్రతినిధుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వరంగల్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి బీసీ కమిషన్ బృందం దరఖాస్తులను స్వీకరిస్తుందన్నారు. బీసీ కమిషన్ బృందం రాకకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# ఇసుక బినామీ కాంట్రాక్టర్ల కాసుల పంట

**జేబులు నింపుకుంటున్న వైనం**

**బినామీ వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలి**

**ఇసుక బినామీ ఇతర బినామీల వల్ల ఆదివాసీల అభివృద్ధి కుంటుపడుతుంది**

**ఆదివాసుల చట్టాలు అమలు జరగాలంటే ప్రభుత్వ అధికారుల,పర్యవేక్షణ తప్పనిసరి**



**తొలి సమయం, వాజేడు, నవంబర్ 01**

వాజేడు మండలం చింతూరు గ్రామ పంచాయతీలో భీమారం ఇసుక క్వారీ నడుస్తున్నది.అక్కడ ఉన్నటువంటి ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా లారీలు వెళ్లడం ఎన్నోసార్లు వారికి తెలిపిన పట్టించుకోకుండా రోడ్డు మార్గం మొత్తం గుంతలు గుంతలు గా ఏర్పడుతున్నాయి. అని గ్రామస్తులు వాపోతున్నారు చెరుకూరు నుండి భీమవరం క్వారీ వరకు మధ్య మధ్యలో గుంతలు ఏర్పడి వెళ్లే దారి కూడా సరిగ్గా లేనందున ప్రయాణికులకు చాలా ఇబ్బందిలు పడుతున్నారు. రోడ్డు మార్గం సక్రమంగా లేనందున ఇసుక లారీలను నిలిపివేయాలని రోడ్డు మార్గం పూర్తి అయిన తర్వాత మాత్రమే నడిపించాలని ప్రజలు ఇసుక యజమానులు రోడ్డు సరిగా తడపడం లేదు. విపరీతమైన దుమ్ము ధూళి వల్ల ప్రజల ఆరోగ్యాలు ప్రమాదకరంగా మారాయి ప్రయాణికులు ప్రజలకు ఇతర వాహనాలకు ఇబ్బంది జరగకుండా ఉండాలని అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత




**తొలి సమయం, ఎల్కతుర్తి, నవంబర్ 01**

ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన మేకల ప్రభుదాస్ ఏప్రిల్ 15 న తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు ఎల్కతుర్తి పోలీసులకు ఫిర్యాదు చేయగా, సెంట్రల్ ఎక్విపెమెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) సిస్టమ్ ద్వారా మొబైల్ ను గుర్తించి, బాధితుడికి శుక్రవారం అప్పగించినట్లు ఎస్సై గోదరి రాజ్ కుమార్ తెలిపారు. కానిస్టేబుల్ కే స్వరూప పాల్గొన్నారు.

# గంజాయి కొనుగోలు చేసిన వ్యక్తి అరెస్ట్

**పారిపోయినా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి**



**తొలి సమయం, ఎల్కతుర్తి నవంబర్ 01**

గంజాయి కొనుగోలు చేస్తున్న యువకుడిని ఎల్కతుర్తి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ పులి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్కతుర్తి ఎస్సై గోదరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఎల్కతుర్తి మండలం గుంటూర్ పల్లి క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా, రోడ్డు పక్కన కారు, బైక్ పై ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులు వారి వద్దకు వెళ్లగా, కారులో ఉన్న ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన రొడ్డబోయిన శ్రీధర్ అనే వ్యక్తి పారిపోయాడు. బైక్ పై ఉన్న యువకుడిని పోలీసులు పట్టుకున్నారు. అతడిని హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శంభునిపల్లికి చెందిన ఇరువాల అన్వేష్ (22) గా గుర్తించారు. అతడి వద్ద తనిఖీ చేయగా, 100 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. కారులో తనిఖీ చేయగా 100 గ్రాముల గంజాయి కనిపించింది. శ్రీధర్ నుండి గంజాయి కొనుగోలు చేసి రోజూ సేవిస్తున్నట్లు అన్వేష్ వెల్లడించాడు. కారు, బైక్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు అన్వేష్ ను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు సీఐ వెల్లడించారు. గంజాయి విక్రయిస్తున్న దామెర గ్రామానికి చెందిన రొడ్డబోయిన శ్రీధర్ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. గంజాయి కొనుగోలు చేస్తున్న యువకుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై గోదరి రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సారంగపాణి, కానిస్టేబుల్ తిరుపతిని సీఐ అభినందించారు. ఈ సమావేశంలో కానిస్టేబుల్ బక్కయ్య, రాజు, నిరంజన్, రంజిత్, వలీ, స్వరూప పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్**





**తొలి సమయం కరీంనగర్, నవంబర్ 01**

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులకు బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలు బీసీ అంశాలపై మేమొరండం సమర్పించారు. మెమొరాండం అంశాలు రాష్ట్రంలో కుల గణన వెంటనే చేపట్టాలని, స్థానిక సంస్థల్లో 42%నికి రిజర్వేషన్లు పెంచాలని, జాతీయస్థాయిలో సమగ్ర కుల గణన సాధన కోసం ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రాష్ట్రంలో దాని అమలును ఆపివేయాలని కోరారు. రాష్ట్రంలో తెచ్చిన జీవో నెంబర్ 29 రద్దు చేయాలని కోరారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని ఐదు సంవత్సరాలలో లక్ష కోట్ల బడ్జెట్ కేటాయింపులు చేస్తామన్న హామీ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, పెండింగ్ లో ఉన్న 7600 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఆత్మహత్యలు చేసుకుంటున్న చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇచ్చిన హామీ మేరకు జిల్లాకు ఒక బీసీ ఐక్య భవన్ నిర్మించాలని. ప్రభుత్వ సివిల్ కాంట్రాక్టులు, మైంటైన్సు కాంట్రాక్టర్లలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, అన్ని కులాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి. అప్లై చేసిన ప్రతివారికి కొలెట్రాల్ లోన్స్ పది లక్షలు అందించాలి. మండలానికి ఒక గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి. జిల్లాకు ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. పరిపూర్ణమైన ఫీజు నెంబర్స్మెంట్ అన్ని కోర్సుల వారికి అందించాలి. జిల్లా కేంద్రంలో వృత్తి బజారులు ఏర్పాటు చేయాలి. రిజిస్టర్ చేసుకున్న ప్రతి బీసీ సంఘానికి ఎన్నికలు జరిపి పదిలక్షల బడ్జెట్ కేటాయించాలి. ముదిరాజులను బిసి ఏలో చేర్చాలి. తెలంగాణ ఫిషరీస్ బోర్డు ఏర్పాటు చేయాలి. యాదవులకు రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలి. గౌడులకు ప్రతి జిల్లాలో ఐదు ఎకరాల భూమి కేటాయించాలి. 90% రాయితీతో తాడి చెట్ల పంపకం చేయాలి. వైన్సులో గౌడులకు 25 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరును ప్రకటించాలి. పద్మశాలి మెగా పవర్ లూమ్స్ జగిత్యాల నారాయణపేట భువనగిరిలో ఏర్పాటు చేయాలి. పవర్లూమ్ ఏర్పాటు చేసే వారికి 90% సబ్సిడీ అందించాలి. రజకులకు లాండ్రీలు అభివృద్ధి కోసం పది లక్షల సబ్సిడీ అందించాలి. దోబీ గాడ్స్ నిర్మాణం చేయాలి. విశ్వకర్మ కులాల అభివృద్ధికి వస్తువులు సబ్సిడీ, సెండ్ భూముల పంపిణీ చేపట్టాలి. జాతీయస్థాయిలో సమగ్ర కుల గణన కోసం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు వసతులు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా హాస్టల్ వసతి కల్పించాలి. ఫిలోషిప్ విద్యార్థులకు ఉపకార వేతనాలు పెంచాలి. తదితర బీసీ అంశాలను, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులను కలిసి మెమొరెండం సమర్పించారు, జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు, ఉద్యోగ నియామకాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, వక్రదారిలో తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ను రద్దు చేయాలని కోరారు, పై డిమాండ్లన్నీ నెరవేర్చాలని బీసీ కమిషన్ ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని కోరారు, బీసీ ఉద్యమ ఫలితంగా, బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆమరణదీక్ష ఫలితంగా ఏర్పాటుచేసిన కమిషన్ ప్రతి జిల్లాకు తిరుగుతున్నందున వారికి శుభాకాంక్షలు తెలిపారు. బీసీల కోసం చరిత్రలో నిలిచిపోయే కమిషన్ గా పనిచేయాలని సూచించారు.

# తూర్పార పట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలి**

**కొనుగోలు కేంద్రాల సందర్శనలో అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి**

**ధాన్యం కుప్పలు పోసి 20రోజులైన తూకం వేయడం లేదని అధికారులను ప్రశ్నించిన రైతులు**



**తొలి సమయం చిగురుమామిడి నవంబర్ 01**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి,బొమ్మనపల్లి,ఇందుర్తి,గుణుకులపల్లి తదితర గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్మయి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు సెంటర్లను సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులు తూర్పార పట్టిన నాణ్యమైన వరి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వారు స్పష్టం చేశారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన వరి ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని,మిల్లుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలని నిర్వాహకులకు సూచించారు. సెంటర్ల వద్ద ఉన్న రిజిస్టర్ లను పరిశీలించి ప్రతిరోజు వచ్చిన వరి ధాన్యాన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే ఆలోచన ఉందా లేదా అని రైతు బద్ధం మల్లారెడ్డి, మంద శ్రీనివాస్,శ్రీమూర్తి వెంకన్న,రమేష్,పిట్టల కనుకవ్వలు ప్రశ్నించారు. కొనుగోలు సెంటర్ వద్దకు ధాన్యం తీసుకువచ్చి 20రోజులు గడుస్తున్న ఇప్పటివరకు కొనుగోలు చేయడం లేదని,దీంతో దళారులకు విక్రయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు రైతులు అడిషనల్ కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వరి ధాన్యాన్ని తూర్పార పట్టాలంటే యంత్రాలు సరిపోవని, వరి ధాన్యం గతంలో ఎప్పుడు కూడా తూర్పార పట్టలేదని ఇప్పుడు కొత్త నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులు గురి చేయటం తగదని రైతులు స్పష్టం చేశారు. ప్రభుత్వానికి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ఆలోచన ఉందో లేదో స్పష్టం చేయాలని రైతులు అధికారులను ప్రశ్నించారు. లేనిపోని నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేయాలని చూడటం సరైనది కాదన్నారు. ఎన్నికలకు ముందు 500రూపాయల బోనస్ వరి ధాన్యానికి ఇస్తామని చెప్పి,అధికారులకు వచ్చాక కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మోసం చేయడం ఎంతవరకు సమంజసం అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, ఐకెపి ఎపిఎం మట్టెల సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో సీఈవో నరసయ్య, కాంగ్రెస్ నాయకులు పూదరి వేణుగోపాల్ గౌడ్,పలు శాఖల అధికారులు,తదితరులు ఉన్నారు.

# దళిత ఆత్మీయసభకు తరలిరండి



**తొలి సమయం చిగురుమామిడి, నవంబర్ 01**

నియోజకవర్గ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న హుస్నాబాద్ లోని కేజేఆర్ గార్డెన్ లో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించ తలపెట్టిన ఆత్మీయసభకు ఎస్సీలందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని దళిత సంఘాల ఐక్యవేదిక నియోజకవర్గ కన్వీనర్ లింగాల సాయన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో దళిత సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కన్వీనర్ లింగాల సాయన్న మాట్లాడుతూ దళితుల ఆత్మీయ సమ్మేళనంలో ఇటీవల జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కేడం లింగమూర్తి తో పాటు, "పొట్టేల్" మూవీలో నటించిన కళాకారులను ఘనంగా సన్మానించ నున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని దళితుల ఐకమత్యాన్ని చాటుటకు ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమ్మేళనానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారని పేర్కొన్నారు. దళితులు అధికంగా ఈ సమ్మేళనంలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గౌరవ సలహాదారులు మంద ధర్మయ్య, కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, దళిత నాయకులు సాంబరి కొమురయ్య, మామిడి అంజయ్య, బెజ్జంకి లక్ష్మణ్, బెజ్జంకి అంజయ్య, బోయిని శ్రీనివాస్, బోయిని బాబు, కొడముంజ రవీందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు !

**తొలి సమయం హైదరాబాద్,** ఈ నెలలోనే పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగబోతున్నాయి. అలాగే యూపి, పంజాబ్, వయనాడ్ లలో ఉప ఎన్నికలు కూడా ఉన్నాయి. ఓ రకంగ చెప్పాలంటే హర్యానా, కాశ్మీర్ ఎన్నికల తరవాత జరుగుతున్న ఈ ఎన్నికలు మోడీకి, రాహుల్‌కు పరీక్ష లాంటివి. అలాగే మహారాష్ట్రలో కూడా ఎన్నికలు బిజెపి కూటమికి సవాల్‌గానే చూడాలి. కాంగ్రెస్ కూటమి అక్కడ బలంగానే ఉంది. ఇకపోతే జార్ఖండ్‌లో కూడా బిజెపి ఎత్తులు వేసి హేమంత్ సోరెన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. కేసుల్లో జైలుకు తోసింది. తిరిగి బయటకు వచ్చాక కూడా స్థిరంగా పాలన చేసుకునే పరిస్థితి లేదు. ఈ నెల 20న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగ నున్నాయి. ఆ రాష్ట్ర ప్రజలే కాదు, యావద్దేశ జనులూ ఈఎన్నికల ఫలితాలు ఎలా ఉండనున్నాయనే ఉత్కంఠతో ఉన్నారు. మహారాష్ట్ర లోను, విశాల భాతదేశంలోను ప్రజలంతాఇక్కడి ఎన్నికలపై ఆసక్తిగా చూస్తున్నారు. 'లడ్కీ బహిన్' పేరుతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం సరికొత్తగా అమలు పరుస్తున్న 'సంక్షేమ' పథకం గట్టెక్కిస్తుందని నమ్మకంగా ఉన్నారు. సంవత్సరాదాయం రూ. రెండున్నర లక్షల కంటే తక్కువగా ఉన్న ప్రతి కుటుంబానికి నెలా నెలా ఆ కుటుంబ గృహిణికి రూ.1500 బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ ఉదార ఆర్థిక హాయమే చర్చనీయాంశంగా ఉన్నది. అయితే అది ఒక నిర్ణాయకమైన రాజకీయ ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నది. తెలంగాణలో కూడా ఎన్నికల ముందు రెండున్నర వేలు ఆడిబడ్డ ఖాతాలో వేస్తామని ఇలాంటి హామీనే ఇచ్చారు. రాష్ట్రాల్లో లేదా కేంద్రం లో మరోమారు అధికారం కోసం ఎన్నికల ముందు ఇలాంటి హామీలు ఇవ్వడం అన్నది సర్వసాధారణంగా మారింది. ఓ రకంగా చెప్పాలంటే క్విడ్‌ప్రోకో లాంటిదే. తాయిలాలు ప్రకటించడం...ఎన్నికల్లో గెలవడం అన్నది కొత్త పరిభాషగా మారింది. బిజెపి కూడా ఇదే కోవలో ప్రయాణం చేస్తోంది. పేదలకు లేదా మహిళలు, లేదా బడుగు బలహీన వర్గాల ఓట్లను గంపగుత్తగా దక్కించుకునేందుకు ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారు. నగదు సహాయం పేరిట లంచాలు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. ఓటర్లకు ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయడం అన్నది ఎన్నికల్లో జరుగుతూనే ఉంది. ఈ క్రమంలోనే మహారాష్ట్ర ఎన్నికల్లో ఏక్‌నాథ్ షిండే తన అధికారం నిలుపుకునేందుకు లడ్కీ బహిన్ పథకం తీసుకుని వచ్చారు. ఇలా ఆర్థిక సహాయం అందించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం నెలకు ఇంచుమించు రూ.3700 వెచ్చించనున్నది. వార్షికంగా రూ.46 వేల కోట్ల భారం ఆ రాష్ట్ర ప్రభుత్వంపై పడనున్నది. మహారాష్ట్ర ప్రభుత్వ రుణభారం ఇప్పటికే రూ.7.8 లక్షల కోట్లుగా ఉన్నదని అంచనా. ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అగాఢీని చిత్తుచేసే ఒదుకు ఉద్దేశించిన తెలివైన రాజకీయంగా దీనిని చెప్పుకోవాలి. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోపాలక మహాయుతి కూటమి రాష్ట్రంలోని 48 ఎంపి సీట్లలో కేవలం 17ను మాత్రమే గెలుచుకో గలిగింది. ఈ కారణంగా ఓటర్ల బృందాలను ఆకట్టుకునే క్రమంలో లడ్కీ బహిన్ పథకాన్ని ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు. మహిళలు, యువత లక్ష్యంగా లడ్కీ బహిన్, నిరుద్యోగ యువతకు 'లడ్కా భావు' పేరిట నగదు సహాయం చేసేందుకు షిండే సర్కార్ నిర్ణయించింది. లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్ష ఇండియా కూటమి రాజ్యాంగం ప్రమాదం లో పడిందన్న నినాదంతో బిజెపిని ముచ్చెమటలు పోయించింది.

# ఎన్యుమరేషన్ బ్లాక్ లో ఇళ్ల జాబితా తయారీ చేపట్టాలి

**ప్రతి ఇంటింటా స్టిక్కరింగ్ అంటించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర్**



**తొలి సమయం, వెంకటాపురం, నవంబర్ 01**

నూగురు వెంకటాపురం మండలంలో బొల్లారం నూగురు చొక్కాల ఇతర గ్రామాలను పరిశీలించారు. ప్రతి ఒక్క ఇంటికి సమగ్రంగా సర్వే జరగాలని స్టిక్కరింగ్ ప్రతి ఇంటికి వెయ్యాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తేదీ 6 తారీకు నుండి సామాజిక ఆర్థిక రాజకీయ విద్య కుల సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి స్టిక్కరింగ్ లిస్టింగ్ని పరిశీలించారు. ప్రతి ఇంటిని మిస్ కాకూడదని కలెక్టర్ సూచించారు మండల ఎంపీడీవో తాసిల్దార్ ఎంపీ ఓ ఇతర అధికారులతో మాట్లాడుతూ ఈ సర్వేలో ప్రతి ఇంటికి స్టిక్కరింగ్ అంటించాలని మీ పరిరక్షణ ఉండాలని ఆయన మాట్లాడారు. ఇంటి యజమాని పేరు ఫోన్ నెంబరు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టరు ఎటునాగారం కొన్ని గ్రామాలను పరిశీలించారు. ప్రతి ఇంటికి తప్పనిసరిగా సర్వే జరిపించాలని ఎన్యుమరేటర్ బ్లాక్ లోనే అధికారులను పరిశీలించారు. ఈ సర్వేలో మండల ఎంపీడీవో సెక్రెటరీ అంగన్వాడి సిబ్బంది ఎంపీ ఓ అధికారులు పాల్గొన్నారు

# గణపురం గ్రామంలో సమగ్ర సర్వే స్టిక్కరింగ్ అంటిస్తున్న వైద్య సిబ్బంది




**తొలి సమయం వాజేడు, నవంబర్ 01**

శుక్రవారం నాడు వాజేడు మండలంలో సామాజిక అధిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే కుటుంబ సమగ్ర సర్వే సందర్భంగా ఇంటింటికి వెళ్లి స్టిక్కరింగ్ అంటించిన వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి,అంగనవాడి టీచర్, దేవి, ఐకెపి వివో ఏ. రమేష్,ఆశ కార్యకర్తసరిత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు : డా. చిన్నా కొల్లూరి**



**తొలి సమయం పెడన. నవంబర్ 01**

71 వ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరము నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే మనకి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయడంతో పాటు భారతదేశంలో వివిధ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరణీయులని డా. కొల్లూరి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ , కార్యదర్శి జవాజి నాగు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గోవర్ధన పూజ

**భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుడికి అన్నప్రసాదాల నైవేద్యం**

**తిరుమల,నవంబర్1:** ఐదు రోజుల దీపావళి పండుగలో భాగంగా చివరి రోజున గోవర్ధన్ పూజ నిర్వహిస్తారు. ఉత్తరాదిలో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన కన్నయ్యను పూజించే సంప్రదాయం ఉంది. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలోని శుక్ల పక్షం ప్రతిపాద తేదీ రోజున గోవర్ధన పూజ పండుగను జరుపు కుంటారు. గోవర్ధన పూజను అన్నకూట్ అని అంటే 'ఆహార పర్వతం పిలుస్తారు. ఈ రోజున హిందువులు తమ ఇళ్లలో దేవుడికి కృతజ్ఞతను తెలియజేయడానికి అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసి సమర్పిస్తారు. గోవర్ధన పూజ రోజున ఆవు పేడతో గోవర్ధన మహారాజ్ విగ్రహాన్ని ఇంట్లో తయారు చేసి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తారు. ఈసారి దీపావళి రెండు రోజులు రావడంతో గోవర్ధన్ పూజ తేదీ విషయంలో గందరగోళం నెలకొంది. గోవర్ధన్ పూజను నవంబర్ 1వ తేదీన అని కొందరు నవంబర్ 2వ తేదీన అని మరికొందరు వాదించడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. కార్తీక ప్రతిపద తిథి శుక్రవారం సాయంత్రం 6.16 గంటలకు ప్రారంభమవుతుంది. కార్తీక ప్రతిపాద తిథి నవంబర్ 2, రాత్రి 8:21 గంటలకు తేదీ ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో ఉదయ తిథి ప్రకారం గోవర్ధన పూజ 2 నవంబర్ శనివారం జరుపుకోవాలని కొందరు అంటున్నారు. గోవర్ధన పూజ రోజున వివిధ రకాల ఆహారాన్ని తయారు చేసి సమర్పించే సంప్రదాయం ఉంది.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

**తిరుమల, నవంబర్ 1:**
ఏడుకొండలస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ గెస్ట్‌హౌస్ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 63,987 మంది భక్తులు దర్శించుకోగా 20,902 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకల ద్వారా శ్రీవారికి రూ. 2.66 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## చందానగర్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందన్న పోలీసులు**

**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్1:** హైదరాబాద్ శివారు చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో నార్కోటిక్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. నిందితుడి నుంచి 155 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన కృష్ణారామ్ గురువారం హైదరాబాద్‌కు వచ్చాడు. తనతో పాటు ఎండీఎంఏ డ్రగ్స్ తీసుకువచ్చి విక్రయిస్తున్నాడు. పక్కా సమాచారంతో నార్కోటిక్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు లింగంపల్లి గుల్ మోహర్ పార్క్ వద్ద ఇంట్లో తనిఖీలు చేపట్టారు. మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుని చందానగర్ పోలీసులకు అప్పగించారు. నిందితుడు కృష్ణారామ్‌తో పాటు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. మరో మగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నారు. మెయిన్ పెడ్లర్ కృష్ణారామ్‌కు నిందితులు లోదారం రామ్, విక్రమ్ సింగ్, పునిత్, సమీర్ రామ్ సింగ్ డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని చందానగర్ సీఐ పాలవెల్లి తెలిపారు. ఈ కేసులో నిందితులైన సమీర్, లోదా రామ్‌ను చౌటుప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. ఆ ఇద్దరినీ పీటీ వారెంట్‌తో అదుపులో తీసుకొని విచారిస్తామని చెప్పారు. కృష్ణారామ్ స్నేహితుడు రూపారాం డ్రగ్స్ గురించి పోలీసులకు సమాచారం ఇచ్చాడన్నారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలిస్తున్నట్లు సీఐ వివరించారు.

## మెమోస్ మృతి కేసులో ఆరుగురి అరెస్ట్

**కల్తీ పదార్థాలే కారణమని గుర్తింపు**

**తొలి సమయం హైదరాబాద్,నవంబర్1:** మెమోస్ తిని ఓ గృహిణి చనిపోయిన కేసులో పోలీసులు ఆరుగురుని అరెస్టు చేశారు. హైదరాబాద్ చింతల్ బస్తీలో మెమోస్ తయారు చేస్తున్న అల్మాస్‌ను అరెస్టు చేశారు. అస్వస్థతకు కలుషితమైన మోమోస్ కారణమా.. లేక అందులో వినియోగించిన మయోనైస్ కారణమా అనేది నివేదిక వచ్చాక తెలుస్తుందని అధికారులు వివరించారు. మరోవైపు.. కలుషిత మోమోస్ కేసులో బంజారాహిల్స్ పోలీసులు మరో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరంతా ఢిల్లీ మోమోస్ నుంచి ఆహార పదార్థాలను కొనుగోలు చేసి.. సంతల్లో విక్రయిస్తుంటారని పోలీసులు వివరించారు. బీహార్ నుంచి వచ్చిన అల్మాస్.. చింతల బస్తీలో మెమోస్ తయారు చేస్తున్నాడు. మెమోస్ తయారీకి నాసిరకం పదార్థాలు వాడడంతో ప్రమాదం సంభవించిందని గుర్తించారు. నాసిరకంతో పాటు అపరిశుభ్రత విష పదార్థంగా మెమోస్ మారింది. బంజారా హిల్స్‌లో వారాంతపు సంతలో పెట్టిన మెమోస్‌ను రేష్మ బేగం అనే మహిళ తిన్న వెంటనే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. ఆసుపత్రికి తరలించే లోపే ఆమె చనిపోయింది.కలుషిత మోమోస్ కారణంగా రేష్మ మృతి చెందగా.. మరో 50 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. మూడు రోజుల క్రితం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 110 మోమోస్ తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి, తనిఖీ చేపట్టారు. అనుమతులు లేకుండా.. నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో మోమోస్‌ను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. పురుగులు పట్టిన మైదా పిండి, కాలం చెల్లిన ముడిపదార్థాలను మోమోస్ తయారీకి వినియోగిస్తున్నట్లు నిర్ధారించారు. కొన్ని తయారీ కేంద్రాల్లో అపరిశుభ్రత, డ్రైనేజీ ఓవర్‌ఫ్లో వంటి పరిస్థితులను గుర్తించారు. 69 కేంద్రాల్లో మోమోస్ నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ల్యాబ్ నుంచి నివేదిక వచ్చాక.. సంబంధిత మోమోస్ తయారీ కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ ఎస్.పంకజ వెల్లడించారు.

## జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు

**చేవెళ్ల ఎక్సైజ్ విచారణకు రాజ్‌పాకాల హాజరు**

**హైదరాబాద్,నవంబర్1:** తెలంగాణలో కాకరేపిన జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఆధారాలు సేకరించిన చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో కీలక నిందితులైన కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిలను శుక్రవారం చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు విచారిస్తున్నారు. రాజ్ పాకాల ఇంట్లో జరిగిన పార్టీలో డ్రగ్స్ కోణాలపై అరా తీస్తున్న పోలీసులు.. మరోవైపు విజయ్ మద్దూరి ఫోన్?కు సంబంధించి ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో ఇది వరకే మోకిలా పోలీసులు రాజ్ పాకాలను, విజయ్ మద్దూరి విడివిడిగా దర్యాప్తు చేశారు. దీనికి కొనసాగింపుగా శుక్రవారం చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడ పరిధిలో అక్టోబర్ 26న కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలకు చెందిన ఫామ్‌హౌస్‌లో పార్టీ జరిగింది. అనుమతి లేకుండా పార్టీ నిర్వహించడంతో పాటు ఫారిన్?లిక్కర్?వాడినందుకు ఎక్సైజ్ యాక్ట్ కింద కూడా కేస్ను ÷ల్?చేశారు. ఫామ్?హౌస్?లో నిర్వహించిన సోదాల్లో 12 ఫారిన్ లిక్కర్ బాటిల్స్.. ఢిల్లీ, మహారాష్ట్రకు చెందిన రెండు నాన్ డ్యూటీ లిక్కర్ బాటిల్స్.. 11 కేఎఫ్ బీర్లు.. 7.35 లీటర్లు టీజీ ఐఎంఎఫ్‌ఎల్ బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పెద్ద మొత్తంలో క్యాసినో కాయిన్స్, ప్లేయింగ్ కార్డ్స్ సీజ్ చేశారు. పార్టీలో 22 మంది పురుషులు,18 మంది మహిళలతో పాటు ఐదుగురు పిల్లలున్నట్టు పోలీసులు గుర్తించారు. 22 మందికి డ్రగ్స్?ర్యాపిడ్ టెస్ట్‌లు చేయగా ప్రముఖ వ్యాపారి విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధారణయింది.

# భారీగా పెరిగిన ఆదాయం.. భారత్‌లో మరో నాలుగు స్టోర్లు

**యాపిల్ సంస్థ సీఈవో టిమ్ కుక్**

**న్యూఢిల్లీ, నవంబర్ 1:** భారత్‌లో యాపిల్ ఐఫోన్ల విక్రయాలు ఊపందుకున్నాయి. ముంబై, ఢిల్లీలో ఉన్న రెండు స్టోర్ల ద్వారా భారీగా ఆదాయం సమకూరుతోంది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీకి ఐఫోన్ విక్రయాల ద్వారా భారత్ నుంచి వస్తోన్న ఆదాయం గరిష్ఠ స్థాయికి చేరింది. దీంతో దేశవ్యాప్తంగా ఐఫోన్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే మరో నాలుగు స్టోర్లను ప్రారంభించనున్నట్లు సంస్థ సీఈవో టిమ్ కుక్ తాజాగా ప్రకటించారు. 'మొదటి త్రైమాసికంలో రెండు కొత్త స్టోర్‌లను ప్రారంభించాం. ఢిల్లీ, ముంబైలో ఈ అవుట్‌లెట్లను ఏర్పాటు చేశాం. త్వరలోనే భారత్ కస్టమర్లకు నాలుగు కొత్త స్టోర్‌లను తీసుకురాబోతున్నాం' అని యాపిల్ సీసీవో వెల్లడించారు. కాగా, కొత్త స్టోర్లను ఏయే నగరాల్లో ప్రారంభిస్తారన్న విషయాన్ని మాత్రం టిమ్ కుక్ వెల్లడించలేదు. అయితే, పుణె, బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబైలలో కొత్త స్టోర్లను నెలకొల్పనున్నట్లు యాపిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డియర్డ్రి ఓబ్రియాన్ ఇటీవలే తెలిపిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం భారత్‌లో రెండు యాపిల్ స్టోర్లు మాత్రమే ఉన్న విషయం తెలిసిందే. ఒకటి ముంబైలోని బీకేసీలో ఉండగా.. మరొకటి ఢిల్లీలోని సాకేత్‌లో ఉంది. వీటిని 2023లో యాపిల్ అందుబాటులోకి తెచ్చింది. మరోవైపు సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను యాపిల్ తాజాగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఐఫోన్ విక్రయాలు భారీగా పెరిగి ప్రపంచ రికార్డులను నెలకొల్పినట్లు సీఈవో టిమ్ కుక్ ఈ సందర్భంగా తెలిపారు. కంపెనీ రెవెన్యూ గతంలో కంటే 6 శాతం పెరిగి 94.9 బిలియన్ డాలర్లు అంటే రూ.7.9 లక్షల కోట్లుకు చేరినట్లు తెలిపారు. 'యాపిల్ తాజా త్రైమాసిక ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఆదాయాన్ని నమోదు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా భారీగా ఐఫోన్ అమ్మకాలు జరిగాయి. యూఎస్, యూరప్, బ్రెజిల్, మెక్సికో, ఫ్రాన్స్, బ్రిటన్, కొరియా సహా పలు దేశాల్లో రికార్డు స్థాయిలో ఆదాయం అర్జించింది. ప్రత్యేకించి భారతదేశంలో యాపిల్ ఐఫోన్ సేల్స్ గరిష్ఠాలను చేరుకున్నాయి. భారత్ నుంచి వచ్చే ఆదాయం సరికొత్త రికార్డును నెలకొల్పింది' అని టిమ్ కుక్ వెల్లడించారు.

# కాంగ్రెస్ కమిషన్‌లా బిసి కమిషన్

**కమిషన్ విచారణకు హాజరైనా సమయమివ్వలేదు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శలు**

**కరీంనగర్,నవంబర్1:** బీసీ కమిషన్ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ కమిషన్ కాంగ్రెస్ కమిషన్‌లా తయారైందని ఆరోపించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కమిషన్‌ను కోరాం. భారాస తప్ప ఇతర పార్టీల నుంచి ఎవరూ రాలేదు. కాంగ్రెస్, భాజపా నేతలు ఎందుకు రాలేదు? కొత్త కమిషన్ వేయాలని కోర్టు చెప్పిన తర్వాత అభిప్రాయ సేకరణ ఎందుకని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు.స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమిషన్ మీద ఉన్న గౌరవంతో ఇక్కడికి వస్తే మాట్లాడేందుకు సమయం కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ నుంచి ఒక్కరు కూడా కమిషన్ ముందుకు రాలేదని, కమిషన్ మీద కాంగ్రెస్‌కు నమ్మకం లేదు కాబట్టే ఎవరు రాలేదని ఎద్దేవా చేశారు. డెడికేటెడ్ కమిషన్‌తోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్నారు. కాగా, ఉమ్మడి



కరీంనగర్ జిల్లాలోని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ప్రతినిధులు ప్రజలు అభిప్రాయాలు చెప్పేందుకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ విచారణ కొనసాగనున్నది. వచ్చే నెల 13 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టనున్నది.కాంగ్రెస్ నుంచి ఒక్కరు కూడా కరీంనగర్‌లో బీసీ కమిషన్ బహిరంగ విచారణకు రాలేదని భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. బహిరంగ విచారణలో ఆయనతో పాటు భారాస నేతలు నిరసన తెలిపారు. కమిషన్ మీద కాంగ్రెస్ నేతలకు నమ్మకం లేనందునే ఎవరూ రాలేదన్నారు. 'బీసీ కమిషన్‌కు విలువ లేదని హైకోర్టు చెప్పింది. దాని మీద ఉన్న గౌరవంతో ఇక్కడికి వచ్చాం. కానీ మాకు మాట్లాడటానికి సమయం కూడా ఇవ్వలేదన్నారు.

# మాది మంచి ప్రభుత్వమే..కానీ మెతక కాదు

**ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకునేది లేదు**

**శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదు**

**వైకాపా తీరును సహించే ప్రసక్తి లేదు**

**షర్మిల రక్షణ కోరితే తప్పకుండా అండగా ఉంటాం**

**ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ పోతాం**

**ఏలూరు జిల్లాలో ఉచిత దీపం పథకం ప్రారంభించిన పవన్ కళ్యాణ్**

**ఏలూరు,నవంబర్1:** గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు సరిగా అమలు చేయలేదు.. కుటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేసి చూపుతోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 2,684 కోట్లు, ఐదేళ్లకు13,425 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. దీపం ఉచిత సిలిండర్లు కోటి ఎనిమిది లక్షల మందికి ఇవ్వబోతున్నామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీపం పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్ల క్రితం ఐఎస్ జగన్నాథపురం ఆలయానికి వచ్చాను.. ఇక్కడ స్వయంభుగా వెలసిన లక్ష్మీనరసింహ స్వామిని ఎప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటానని చెప్పారు. లక్ష్మీ నరసింహస్వామి 14 ఏళ్ల పరీక్ష పెట్టాడు.. గతంలో ఎదురైన ఓటమితో జీవితం అంధకారం అయ్యింది.. అలాంటి సమయంలో జనసైనికులతో పాటు ధైర్యం ఇచ్చింది లక్ష్మీనరసింహస్వామి అని పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కేవలం వంటింట్లో వెలగడానికే కాదు.. పేదల ఆకలి తీర్చడానికి అని తెలిపారు. ఐఎస్ జగన్నాథపురం ఆలయానికి రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేస్తాం.. హామీలు అమలు చేయకపోతే జనసైనికుల ప్రేమ ఎంత బలంగా ఉంటుందో కోపం కూడా అంతే బలంగా ఉంటుందని చెప్పారు. పదవి వచ్చాక పదింతలు ఎక్కువగా కష్టపడే వ్యక్తిని అని అన్నారు. అభిమానులు సినిమా పేర్లు జపించడం కంటే భగవన్నామస్మరణ చేస్తే ఇంకా బాగుంటుంది.. సినిమాలో ఒక సరదా మాత్రమే.. సినిమాలు ఉండాలని అన్నారు. వైసీపీ చేసిన తప్పుడు విధానాల



వల్ల వ్యవస్థ పాడయింది.. వైసీపీ ఓడి 11 సీట్లు మిగిలినా వాళ్ళ నోళ్లు మూతపడటం లేదు.. వైసీపీ నేతలకు చింత చచ్చినా పులుపు చావలేదు. వైసీపీకి 11సీట్లువచ్చినా విమర్శలు మానలేదు. మూడు నెలలుగా వైసీపీ నేతలకు నోరు ఎక్కువైంది. ఇది మంచి ప్రభుత్వమే కానీ, మెత్తని ప్రభుత్వం కాదు. మీకు యుద్ధమే కావాలనుకుంటే సిద్ధమే.. కానీ అభివృద్ధికి ఉపయోగపడే యుద్ధం కావాలి. ఆడబిడ్డలకు ఆపద కలిగించినా, చాలా తీవ్రంగా పరిగణిస్తాం. నేరాలు పెరిగాయి, శిక్షలు తగ్గాయి. పోలీసులకు డిజిటల్ క్రైమ్ యాక్టు తీసుకురాబోతున్నాం' అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా చెబుతున్న భవిష్యత్తులో వైసీపీ వాళ్ల నోటి నుంచి ఇంకేమీ రాకుండా చేస్తామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని అన్నారు. వైసీపీ వాళ్ళకి యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం.. గొడవే కావాలంటే అభివృద్ధికి పాటుపడే గొడవ ఇస్తామని పేర్కొన్నారు. ఆడపిల్లల మాన, ప్రాణాలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడటమే లక్ష్యమని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పవన్ సూచించారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101